"నా సర్వీసులో ఇలాంటికేసు ఇదే మొదలు. మీ చిట్టికి ఇలా అన్నం అంటే హితవు లేకపోవడానికి కారణం యేమిటో నాకు అర్థము కాలేదు....ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో సూపరింటెండెంట్ దగ్గరికి తీసుకెళ్ళండి" చెప్పారాయన

ఆ మాటలు వినగానే చిట్టి తల్లిదండ్రులిద్దరి గుండెల్లో పేరుకొంటున్న విచారం నాలుగింతలైంది. ఆలస్యము చేయకుండా సరాసరి ఉస్మానియాకి చిట్టిని తీసుకెళ్ళారు.

ఆమెకు అన్నం హితవు పోయిందని నయానకాని, భయానకాని అన్నము తినిపించలేక పోతున్నారని విని, చిల్డ్రన్ వార్డులోని ఆకుర్ర డాక్టర్ ఆమెని పరీక్షించాడు

"వెరీసింపుల్. స్కూల్ మాన్పించండి" చెప్పాడు.

"స్కూల్‌కి వెళ్ళే "మిడ్ డే మీల్" తప్పదుకదా? ఇక అన్నం ఎక్కడ సయిస్తుంది? అందుకు" చెప్పాడు ఇలాంటి అనేక వందల కేసులని గత నెలగా చూస్తున్న ఆ కుర్ర డాక్టర్.

## పొట్టి చేవ్రాలు కత

"అయ్యా, అయ్యా మన ముఖ్య అమాత్యులవారు ఆకస్మిక ఆశ్చర్య తనిఖీ చేయుటకు మన కార్యాలయమునకు ఏతెంచిరి" బంట్రోతు ఉప ముఖ్య వాస్తువేత్త (డిప్యూటీ చీఫ్ ఇంజనీర్) తో చెప్పెను.

ఉ. ము. వా. లేచి ముఖ్య అమాత్యులవారి వద్దకు వెళ్ళేసరికి అచట ముఖ్య వాస్తువేత్త (చీఫ్ ఇంజనీర్) సిద్ధముగ యుండెను.

ముఖ్య అమాత్యులవారు తొలుత ఆ కార్యాలయపు ఉపహారఫలహారశాలను సందర్శించి, అచట గుంపుగా కూర్చుని సంభాషించుకొను ఉద్యో

గులను, వుద్యోగినులను చూసి పరుషములాడి, అధికారితో వారినందరిని తగు రీతిన దండించమని కోరిరి.

తదుపరి ఆయన పరివారము వెంటరాగా కార్యాలయము అంతర్భాగము లోనికి జొచ్చిరి. అచట పట్టీల (ఫైళ్ళ) మీద, పొత్తములమీద (పుస్తకాలు) పేరుకొనియున్న ధూళిని చూసి, "ఔరా! ఏమి ఈ కార్యాలయపు తీరుతెన్నులు? ఇచటి బంట్రోతు లేడా? ఉన్నచో ఏమిటీ దుమ్ము?" అని మరికొన్ని పరుషములాడిరి.

ఆ తదుపరి ముఖ్య వాసువేత్త కచేరీలోని వెడలిరి నీటిపారుదలశాఖామాత్యులు, అధికార భాషా సంఘపు అధ్యక్షులు కూడా ఆయన వెంట నుండిరి

నీటిపారుదల శాఖామాత్యులు బదిలీ అయిన వాసువేత్తల గురించి అడిగి తెలుసుకొనగా, అధికారభాషా సంఘపు అధ్యక్షులే కొన్ని పొత్తములను తెప్పించి చూచి, ఆంగ్లభాష స్థానంలో తెలుగు వ్రాయబడుచున్నదా లేదాని పరిశీలించిరి

"యిచ్చట తెలుగు చక్కగా పాటించుచున్నారా? ఏది? మీ హాజరు పట్టీ తోడ్కొని రండి చూసెదము" అని ముఖ్య అమాత్యులు ప్రశ్నించగా వెన్వెంటనే అన్ని శాఖల, ఉపశాఖల విభాగాలు హాజరు పట్టీలుగుట్టగా అచటి మేజాబల్ల మీదకి ఏతెంచెను

ముఖ్య అమాత్యులు కొన్నియు అధికార భాష సంఘపు అధ్యక్షులు కొన్నియు ఆ పొత్తములను విశదముగ పరిశీలించిరి

"ఏమిటి కొందరు వుద్యోగులు ఇందు పొట్టి సంతకములు ఆంగ్ల భాషలో చేయుచుంటిరి?" అని పసుషములు ఆడుటకు ఆయుత్తమవుతుండగా ఉపముఖ్య వాసువేత్త చేతులు నలుపుకొనుచు "గౌరవనీయమైన అయ్యా? యెన్నిసార్లు చెప్పినను కొందరు వుద్యోగులు మాట విన్నరైరి" అని ముఖ్య అమాత్యులకు నివేదించెను ముఖ్య అమాత్యులవారు అట్టి వుద్యోగులను రప్పించమనగా ఓ పదునైదుమందిని హుటాహుటిన తోడ్కొని వచ్చిరి.

"సర్కారువారి ఆదేశమును ఉల్లంఘించుట నేరమని తెల్పలేదా?" అని ముఖ్యఅమాత్యులు కన్నెర్రజేసిరి.

"అయ్యా! నా పొట్టి చేవ్రాలు మాత్రం ఆంగ్లములో ఉండ నీయండి" అని అందరూ మొరపెట్టుకొనిరి. అధికార భాష సంఘ అధ్య క్షులు కారణమయ్యేను.

ఒక డింభకుడు లజ్జతో "అయ్యా! మీరయినా చిత్తగించండి తెలుగు వ్యాకరణ శాస్త్రవేత్తలు మొదటి అక్షరం పక్కనుండు పూర్ణసునాన్ని ఆ మొదటి అక్షరమునకే చెందవలెనని నిర్వచించిరికదా? మా ఇంటిపేరు లంకా. నన్ను జనార్ధనుడందురు. యిట్లయిన నా పొట్టిసంతకముఎట్లుండునో మీరే ఎరుగుదురు" అనెను.

మరొకరు అందుకుని "అయ్యా మా యింటిపేరు గుడి ఈయన యింటిపేరు మర్యాదవారు, ఈయన పూదలవారు. మా పేర్లు చెప్ప సభ్యత కాదు మీరే గ్రహించగలరు" అని తమ యిక్కటని విశదము చేసిరి.

నిర్దేశింపబడిన కర్యాధికారి లేఖద్వారా సర్కారువారు ఉదహరించిన ఆదేశముల జారీ చేయబడిన నిబంధనలు సడలించబడవచ్చని నిర్ణయమును పెద్దలంతా అచటనే గైకొనిరి.

## ఆత్మగౌరవం

మా ఐశ్వర్యరావు, నేను ఒకటో తరగతినుంచి పి యు సిదాకా క్లాస్‌మేట్స్. పక్క పక్క ఇళ్లేమావి. ఐశ్వర్యరావుకి చిన్నప్పటినుంచి ప్రిస్టేజ్, ఆత్మగౌరవం లాంటివి అధికం. తనవరకే, తన ఇంటి వరకే కాక అది తన సందుకి, ఊరికి చివరికి రాష్ట్రానికి కూడా వయసుతోపాటు అభి వృద్ధి చెందింది.